సంఖ్య:- 641

చంద్రపరబ్రహ్మణేనమః.

శ్రీ

శంకరశతకము.

ఇది

రాజోలు తాలూకా చింతలపల్లి గ్రామ వాస్తవ్యులును

రామప్రభుశతక గోపబాలకశతక ప్రముఖానేక గ్రంథ

రచయితలును భక్తవర్యులును

అయిన

కస్తూరి రామచంద్రరాయమంత్రీంద్రులచే

రచింపఁబడి ప్రకటింపఁబడినది.

రాజోలు

శ్రీ నవమాలికా ముద్రాక్షరశాలలో

ముద్రింపఁబడినది.

1928.

కాపీరైటు.] [రిజర్వుడు

శ్రీ

శంకరశతకము.

చం. కలుముల నీను చల్లని దృగంచలదీప్తుల దీనలోకముఁ
వెలయఁగ గాచుచుఁ గిరిజ వేడ్క విడెంబు లొసంగి మేలముల్
సలుప హసన్ముఖంబున సజస్రము లోకశుభంబె చూచు నిఁ
గొలిచెద పద్యదామమును గూర్చి ధరింపుము ప్రీతిశంకరా. ౧

చం. కులసతివంకచుట్ట మని గొప్పగ జెప్పుదు వంతె కాని యా
నలినదళాక్షు డెంతొ కఠినాత్ముఁ డటంచు దలంతు నాదు మొ
ర్రిల విని జాగుసేయుట పరాత్పర నీ కిటసాక్షి శీఘ్రస
త్ఫలదుడ వన్న నీకె తగు బాగగు సద్బిరుదంబు శంకరా. ౨

చం. మదనుడహంకరించి కుసుమాశుగముల్ పరగింప వెర్రినై
మదవతి సోకుచెయ్యనుచు మాధవువెంటన పర్వువెట్టవే
తుదమొదలజ్ఞతన్ దెలియదోచక జేసిన నాదుతప్పులన్
సదయుడవై క్షమింపుమివె సాగిలి మ్రొక్కి నుతింతు శంకరా. ౩

చం. చలిమలముద్దుకూతురు సచామరహస్తసరోజయై ముదం
బలర భజింప వేదవచనార్భటులన్ సనకాదులుఁ నుతుల్
సలుపగ దీనలోకముల సత్కృపనేలుచు రాచకార్యమై
వెలసిన నీకృపాకలితవీక్షణమున్నది నెంతు శంకరా ౪

చం. పలువలు పాముల్ జడులు పాతకులంచు దలంప కెంతయున్
దలచిన మాత్రనాక్షణమె ధన్యులజేయుటె నైజమంచు నిన్
దలచినుతింతురి రూఢి గురుతల్పగు డైనశశాంకు బ్రీతితో
దలనిడి భూషణంబని ముదంబును జెందితిగాదె శంకరా. ౫

చం. పరమరుషామనస్కుడని పల్కుదు రజ్ఞులు నిన్ను వింత యా
సరసిజనేత్రముఖ్యులు వెసంగని భీతిని బర్వువెట్టగా
కరుణదలిర్ప లోకములు గాచుటె ధర్మమటంచు నెంచియా
గరళవిషాగ్ని మ్రింగవె జగంబులు సంతసమంద శంకరా. ౬

చం. కన్నులకర్వుదీరగ చోకారపు నీటులు వింతగుల్కుము
వ్వన్నె మెకంబుతోలు గరువంబగు శాలువ గాలిబువ్వలా
సన్నపసిండికంకణము లంగవిలిప్త విభూతియుంగిగా
చెన్నగు నీదు దర్శనము జేసి కృతార్థుడనౌదు శంకరా. ౭

చం. పరమకృపాబ్ధిభక్తజనపాపవిఖండను డిందిరామనో
హరసచివుండు దీనజనహర్షవిధాయి పరాత్పరుండు పా
మరజనకల్పభూజము నుమాసతి కన్నులపండువంచు హృ
త్సరసిజమందు జేర్చి నినుసన్నుతిజేసి తరింతు శంకరా. ౮

చం. మినుసిగ దేవరా గిరిజమేలము లాడెనటంచు కోపమా
పునుకలు భూషణంబులె విభూతివిలిప్తతనూవికాశమే
యనువున నందమౌను శరణార్థులు భీతిలుసట్లు మారుతా
శనతతి కంకణంబులె యసాధ్యము నిన్గణుతింప శంకరా. ౯

చం. సరసిజగర్భముఖ్యసురసంతతసేవితపాదపద్మయా
గిరిజను నీకు గూర్పగద గీష్పతిముఖ్యులు వేడ తారకా
సురహననార్థమె మరుడు సూనశరంబులువేయ వెన్కముం
దరయకనంగు జేసితి వహార్యజ గోరవె మున్ను శంకరా. ౧౦

చం. నినుకరుణాసముద్రునిజనిర్ణయమున్ దెలియంగలేక కో
పనుడని పల్కుటజ్ఞతయె భక్తులబాములబెట్టితోడనే
చనివడి మట్టువెట్టుదువు భక్తినినున్ శరణంబటన్నవే
ఘనవిషరాశినైన నిజకంఠమునందు భరింతు శంకరా. ౧౦

చం. శిరమున సర్వపావన విశేషకృపార్ద్రిత గంగవెల్వ పా
మరనతకల్పభూరుహసమానత జూటుచుసర్వమంగళా
బిరుదము పూని శాంకరియభీష్టము లిచ్చుచునుండ లోకశం
కరుడవటంచు నీదుపదకంజములన్నుతియింతు శంకరా. ౧౨

చం. ధగధగలాడు దామ్రిరుచి దాల్చుజటావిసరంబు మేల్జరీ
సొగసగుపాగభోగితతి శుద్ధసువర్ణవిభూష లభ్రగా
పగశిఖపూలదండవృషబాధిపుడందలమైహిమాద్రికిన్
నగజనుబెండ్లియాడజనునాటి వొయారము నెంతు శంకరా. ౧౩

చం. కరమనురక్తినీదుపదకంజములన్ మదినెంచి ఓంనమో
హరహరయంచు యొక్కపరినైనను జేయజలాభిషేకమున్
పరమశివా కృపాబ్ధియని పల్కుచు పూజలుసేయనైతి పా
మరుడ మహాప్రభూసుతునిమాడ్కి భరింపుమటంచు శంకరా. ౧౪

చం. వరునిగ నిన్వరింప హిమవన్నగపుత్రి తపంబు జేయ నీ
వెరిగియు కైతవంపు వటువేషమునన్ జనివింతచేష్టలా
సరణి నిజేయ గౌరికనుసన్నల నబ్జముఖుల్ నినున్ జరా
త్పరుడనకుండ హైన్యములపల్క సహించితివెట్లు శంకరా. ౧.

చం. దిసమొలబావతామ్రరుచిదీర్ఘజటల్ గలమేటి హారముల్
శ్వసనభుగాళి దాల్చుకరసారసమందు కపాలమాలికా
విసరముగల్గుచుట్టమని వేడ్కహిమాద్రిసుతుండునిన్ను దా
నసమచమత్కృతుల్ వలుకనార్యసహించెనె చూచి శంకరా. ౧

చం. అకలుషచిత్తుఁడో జనుఁడొ యంచునిదానము జేయబూనుచో
నొకతృటి జాలమాననుచు నోర్వక వైళమె తోట్రుపొందినం ణో
రికలనొసంగి దీనులదరింపగ జేయుదువంచు నీదుపా
దకమలసేవగోరితి కృతార్థుని జేయుము వేగ శంకరా. ౧౭

చం. పరమభయంకరోగ్రవిషబాధ సహింపక లోకమెల్ల త
త్తరపడినిన్ను వేడ వడిదానిభుజించి పరోపకారమే
కరమువిభూషణంబని జగంబులజాటినయట్టి సత్కృపా
శరనిధివంచు నీదుపదసారసముల్ తలదాల్తుశంకరా. ౧౮

చం కపటమెఱుంగలేఁడొకొ వృకాఖ్యునకున్ వరమిచ్చిశూలియా
చపలునిచేత జిక్కఁబడసారసనేత్రుఁడు దీర్చెనందుఁదా
రపగతబుద్ధులై హరుడునచ్యుతుడంచును భేదమేలదు
ష్టపతితఖండనార్థమయిసాధనముల్ గదియట్లు శంకరా. ౧౯

చం. శరధిబహుప్రయత్నములజక్కఁమథించి సురల్ సుధన్ పురం
దరు డమరావనీజము గదాధరుడిందిరబొంది మోదసం
భరితుల యాటగాని విషబాధలనాపిరె మందహాసివై
గరళములీలమ్రింగియు జగంబులగాచితివీవు శంకరా. ౨౦

చం. వలమురిదాల్పు నీయెదుట వారవిలాసినిరీతి మోహినీ
లలనగ వింతసల్ప కమలాక్షుని మాయమెఱుంగకోసతి
నిలునిలు పోకుపోకు మని నివ్వెరబోతివటన్న మాటకై
తలచినచిత్తమున్ గలగె దర్పకుడెంతటివాఁడొ శంకరా. ౨౧

చం. వరవసుసంపదల్ గలుగు వారిజవాసిని నీకుచెల్లెలై
పరగమహానిధుల్ గలుగు భాగ్యముతోడ కుబేరుడాప్తుడై
సురనుతసర్వమంగళవసూత్కరదాయినిరాణియై తగన్
తిరిపెమునెత్త గౌరవమె దేవ యథార్థమదెట్లు శంకరా. ౨౨

చం. దివిభువి నారదుండు మహతీస్వనమాధురిమీఱ నిచ్చలున్
శివుడు కృపార్ద్రచిత్తు డతిశీఘ్రఫలప్రదుడంచు బాడగా
జెవులకు బండువయ్యె నిక జెప్పగజాలను మోదవార్ధిలో
దవిలి భవత్పదంబుల సదా మది నిల్పి భజింతు శంకరా. ౩౩

ఉ. బంగరుకొండ చేధనువు పట్టణ మన్నను వెండికొండ స
ర్వాంగములన్ విభూతి ధనవార్ధి కుబేరుడు నేస్తముల్ జగ
న్మంగళయర్ధదేహము రమాసతిసోదరి యిన్ని గల్గగా
కొంగుపసిండి వాదనట గొప్పయె నైజము గాక శంకరా. ౩౪

చం. లలితయనంగ నొక్క నవలామిహిశక్తుల నాదిశక్తి నా
గలదె తదాఖ్యలోకముల గల్పనసేయ భరింపద్రుంపగా
జలజజవిష్ణురుద్రులన జర్వితచర్వణులై రభేదమున్
దలపసమస్తదేవతలు తప్పక నీవె యటందు శంకరా. ౩౫

చం. సరసిజసంభవాత్మజుడు శర్వునిమామయటంచు దక్షున
ధ్వర మొగిజూడబోయినగదా రవిచంద్రముఖాదులైన యా
సురలు చపేటసత్కృతుల జొప్పడనొందిరి నీపదాబ్జసం
స్మరణ విరోధిపొత్తులిటు సంకటపాటు నిజంబు శంకరా. ౩౬

చం. విరివిగ విత్తసంచయము వేడను దాసశనార్థిహా ముకీ
శ్వరుడన పచ్చువయ్యతిథిచక్క భుజించిన మత్కుటుంబమే
వెగవునదైన దిన్న పదివేలుగ నాకదిచాలు నిన్ సదా
మరవక గొల్చుచుండు మతిమాత్రము ముఖ్యము సుమ్మ శంకరా. ౩౭

చం. శతధృతిముఖ్యులున్ నిగమసార వచోవిభవంబు మీఱగా
నతులొనరింప హాయిగ ననారతము న్విని మోదమొందునే
నతిరసహీనపద్యముల నల్లిన మెత్తునెయొందువా ముదా
న్వితమగు దండ్రికిన్ సుతుని వేడుకపల్కుల వెల్ల శంకరా. ౩౮

చం. కతమదియా భవచ్చరణకంజములన్మది నెంచిపద్యముల్
శతకమువ్రాయుభాగ్యమున చక్కఁగృతార్థుని జేయ నెంచి యీ
గతికరపాదముల్ బిగియఁగట్టితి వంతియెచాలు నల్లితిన్
అతిముదమొంద దాల్చుమణిహారమె యంచుదలంచి శంకరా. ౨౯

చం. ఎరుగవెమత్ప్రితాపము నహీనవలాహకఘోషలొప్పపా
మరుడనుపాతికిఁ జడుడ మన్ననసేయుము గెంటరాకు నీ
చరణసరోజముల్ వదలజాల నటంచనుపేక్షజూతువా
బిరుదముచెల్లునే జడులబ్రీతిని బ్రోచెదవంచు శంకరా. ౩౦

చం. విధిహరిసంస్తవంబులును వేదనుతుల్ రుచియించుగాని నఁ
పదకరముల్ బిగించి శతపద్యములన్ రచియించుమంటి వీ
ముదుసలి బోసినోటిపదముల్ రుచియించునెశూలివెర్రియా
గదయనుకింవదంతి యిటుగాదె జగంబులకెక్కె శంకరా. ౩౧

చం. అనుపమభక్తవత్సలుడ నంచు ముకుందుడు తానెగొప్పవా
డనుకొనుగాక బాణునిదయార్ద్రిత వాకిటగొల్వగాచి య
ద్దనుజునికై రణంబటుల దారుణభంగి నొనర్చినట్టినీ
కెనయనవచ్చునే జగదధీశ్వర సత్కరుణాబ్ధి శంకరా. ౩౨

చం. మదిగలసందియంబడుగ మానుదునెట్లు మృకండుసూతికిఁ
బదియును నారు వర్షములె ప్రాయము వాడుగనుండవ్రాసెనా
విధి యటుగాదు నీ శరణు వేడగ వాక్యముమార్చితీవెనీ
పదకమలార్చనారతుల భాగ్యము లేమనవచ్చు శంకరా. ౩౩

చం. అనవరతాధ్వరవ్రతసమాచరణఁ గడునిష్ఠ సల్పిదా
రనశనదీక్ష ఘోరతపమట్లొగి జేయుమహానుభావులన్
ఘనకరుణాబ్ధియంచు నుతిగాంచునిరక్షరకుక్షులఁదగన్
మనమునభేదమూనక సమానకృపఁ గరుణింతు, శంకరా. ౩౪

చం. పరమకృపాతిరేకమున భక్తులఁబ్రోవరె మున్ను దేవతల్
శిరమున పార్థుడెంతయు కసింబిడిగుద్దులనొవ్వజేయఁ, సా
దరమున మెచ్చిపాశుపతధన్విగ జేసితి వయ్య నీకృపా
గరిమనుతింపనేరికి నగణ్యముగా వెతలింప శంకరా. ౩౫

చం. నెలతలవామపార్శ్వమున నెత్తిన దాల్చితి వట్టు నైజమే
కులసతు లన్న భీతిలుచు గొప్పగ జూడక యున్న నాగునే
ఖలుగురుపత్ని గూడునతికాముకు లోకులు నవ్వ నట్లుగా
నెల తల దాల్చి తేల విననేర్తునె సత్య మదెట్లు శంకరా. ౩౬

చం. శతధృతి యెంతధైర్యఖని శర్వ భవత్సుతు నవ్వినాయకున్
అతులవికారసింధురముఖాన్వితు జేసియు లంబకుక్షిగా
నతకడె నీసుతుండ నని యార్వ తదాదిగ నిట్లు నన్ రజా
న్వితునిగ జేయు బోలు గనవే యది భారము నీకె శంకరా. ౩౭

చం. కరులు హరుల్ రథంబులు జగామెరు గెక్కినయందలంబులున్
పరువగువాహనంబులు నృపాలుర కందరు సర్వలోకముల్
పరగగ నేలు నీకు వృషభాధిపు డందల మన్న సత్యవా
క్స్వరణులబోధగాక మది సందియమయ్యెడు జుమ్మి శంకరా. ౩౮

చం. నిరతము నూకగింజ కడు నేర్పున నోట నిమిడ్చికొంచు న
త్వరగతి బోవుచీమగమి ధర్మము జూచితి జీవయాత్రకై
పరులను గొల్చి యట్లు జముబాధకు భీతిల నేల భక్తిని
చరణసరోజముల్ గొలువ జక్కనిభాగ్యము లబ్బు శంకరా. ౩౯

చం. జలదనినాదఘోషల నజస్రము దీనుల జూచి భీతిలన్
వలదు వరంబు లిత్తు ననువాక్యము బల్కుచు దీనవల్పమై
వెలసిననీపదాబ్జమును వేడ్క భజించెడుబుద్ధి నీక న
న్నలతులఁ గొల్వుమంచువిధి యట్లు లిఖింపగ జేతె శంకరా. ౪౦

చం. పెనకువ లాడియాడి గురి పెట్టి యనేకశరంబు లేసి నిర్
జెనకి సహింపలేక యవిజేయుఁ డటంచు నెరింగి పార్థుఁడే
మనినను ముష్టిఘాతముల నట్లొనరింప సహించివానికే
మని విలుదాన మిచ్చితి దయాబ్ధి వటన్నను నీవె శంకరా. ౪౧

చం. రుద్రుఁ డటంచు భీతిలుచు రూఢి నినుం గనలేరమో జగత్
భద్రవిధాయివౌచు నిరపాయశుభస్థితులన్ జగంబుల
క్షుద్రత గాచుదైవమనుచున్ నిను నమ్మి భజించువారి న
య్యద్రిజ మెచ్చ నిచ్చలు దయామతి బ్రోతువు గాదె శంకరా. ౪౨

చం. పరుషములాడుగాక నను పామరు లజ్ఞత సర్వసాక్షి వీ
శ్వరుడవు నీవెరుంగుదువు సత్యమికేల భయంబు మూర్ఖులై
పరువపుగర్వముం దొడర పల్కిరి నిన్నె యధర్మకారులన్
ధర కరుణించు దైవమవు దానికి నెట్లు సహింతు శంకరా. ౪౩

చం. ఉక్షతురంగ మెక్కి రుచిరోజ్జ్వలసుందరమూర్తి వౌచు రు
ద్రాక్షసరంబు భూతియునుదాల్చి దరస్మిత మొప్ప మున్ను ప్ర
త్యక్షముగాగ దోచి నను ధన్యుని జేయవె నిత్యభక్తసం
రక్ష యుపేక్షజూడకు సురార్చితపాదసరోజ శంకరా. ౪౪

చం. అగజజగద్విభంబుల దృగంచలదీప్తులదెల్ప మూర్తులై
నిగమము లోంశివా యనుచు నీరదఘోషబఠింప ప్రక్కన
న్నగధరపద్మసంభవు లనారతమున్నుతియింపవేల్పు లూ
డిగములు సేయ గొల్వుఁ గొనుదేవ నినున్ భజియింతు శంకరా. ౪౫

చం. పులకలెసంగ నిప్పుడును పూర్వము నీకు జలాభిషేకమున్
సలిపిని వేదనార మగుసంగతికి న్మదిసంశయింప నా
కలను హితోపదేశ మతిగాఢకృపారతి జేయవే మహా
ఫలమిడవౌచు నిచ్చలును భక్తుల బ్రోతువు గాదె శంకరా ౪౬

చం. అలసటఁబొందకుండ జపమక్కరలేకయె ఘోరనిష్ఠలన్
జలమునసల్పకుండ నరజామయినన్ శ్రమలేకసూక్ష్మరీతిన్
ఫలదుఁడుదైవమెవ్వఁడన పల్కె నథంబున నిశ్చయానఁ దా
నలహరుఁడే యటంచు జలదాక్షుఁడు తెలిపెను మోదమున శంకరా. ౩౭

చం. కుదురనిరోగబాధలను గుందుచు కాలముఁబోవ నేమొ క
యదనుగతించె పద్యముల నాహరుకోర్కెలనైతి నంచు నా
యెదభయమంద నీకరుణ నీగతి పద్యములందు నన్నికిఁ
పదముల జేర్ప జేసితివి భాగ్యము చెప్పఁదరంబె శంకరా. ౩౮

చం. అడుగగజాలగాని మన మారడు కోపముబూనబోకు నీ
దడిగ ననారతంబుబ్రమథస్తవముల్ నిరామాంబఘోషలే
ర్పడ వినుచుండినన్ త్వరనుపాముఁడు కావలెఁబాపనిమలన్
బడుగులబ్రోవజూతు వనుపల్కుయథార్థమునా కె శంకరా. ౩౯

చం. హరికళబుట్టురాముఁడు మహాత్ముఁడు లోకహితార్థమంచు హా
దరమునరావణున్ దునుము దోషము పీడనె కోటిలింగముల్
స్థిరముగనిల్పి నిన్గొలువ చేసెనటంచు పురాణ్యుఁలంచెప్పన్
పరమపవిత్రమూర్తివని పల్కెదనింతుడుకాదె శంకరా. ౪౦

చం. నెలతలుమెత్తురంచు నవనీస్థలిలోనఁ జనెచిత్రనాట్యముల్
సలుపుటవింటిజూచితి నసమ్మతినై కలిధర్మమంచు నే
దలచితిగాని నీవు మునుతాండవకేళిని నయ్యుమాసతీ
తిలకము మెచ్చ జేసితట దీనెను సందియమెల్ల శంకరా. ౪౧

చం. పనిగొనుమంచు హస్తములు ఫాలమున న్మకుటించి నమ్రులై
యినశశిపావకాదిసురలెల్ల హజారము గాచియుండగా
మనువులు సెప్ప పద్మజరమాధవముఖ్యులు వేచియుండ మ
జ్జనని పరాత్పరిం గలసి చక్కనికొల్వు వహింతు శంకరా. ౪౨

చం. కరువలిపట్టియొక్కఁ త్రుటి కంధిదరించి ధరాత్మజాత కా
సరణిని రామముద్రికయొసంగియు లక్ష్మణు దేర్చి ధీరతన్
గురుతర కార్య నిర్వహణ కోవిదుఁడౌట తలంప నీమహా
సురుచిరసత్కళావిభవశోభ జనించుటగాదె శంకరా. ౫౩

చం. బడుగులుపాతకుల్ శఠులు పామరులార్తులు కుయ్యిడంగనే
జడమతులార భీతిలక సంతసమంచు డనారతంబు మీ
రడుగక యేమియున్ ఘనదయామతి బ్రోతును సత్యమంచు నె
ప్పుడు నెలుగెత్తి చాటుదని పూర్వమె నిన్వినియుంటి శంకరా. ౫౪

ఉ. త్ర్యంబకయాపుళిందు డగుదాసుడు తిన్నడు మున్ను భక్తిదా
నంబకశీర్ణ మైనతనయంబకమొక్కటి నీకమర్చి వై
శంబ ద్వితీయనేత్రిమటులన్ బెకలింపగ నున్న మెచ్చి మో
క్షం బవలీల నిచ్చి తనుగాధ మహాద్భుత మయ్యె శంకరా. ౫౫

చం. అజవరదత్త దోర్బలమదాంధత రావణుఁ డట్లు మూఢుఁడై
భుజములతీటచే పరమపూజ్యుని నిన్గణుతింప కుండ దా
రజతగిరీంద్ర మెత్తగ పరాత్పర నీపదమట్టులొత్త దా
గజిబిజియైనిరస్తబలగర్వుడు నయ్యెనుగాదె శంకరా. ౫౬

దండధరుండు నీకినుకదాజవిజూడడె మున్ను పద్మగ
ర్భాండము మ్రోగగా పతితపావను డన్బిరుదంబు దాల్చినీ
యండను డాగి యుంటినని యాతఁ డెరుంగునుగాదె యాగ్రహో
ద్దండత పిండిజేతువని దద్దిరి నాదరిరాడు శంకరా. ౫౭

చం. జలజజవిష్ణుముఖ్యులను జాలబలాఢ్యులుగాను లోకముల్
దలచుటకై కదా త్రిపురదానవసంహరణాత్మసాధనా
వళిగను జేసికొంటివి భవన్నిటలాంబక మట్లు విప్పినన్
నిలువునసీరుగారె రజనీచరు లాత్రిపురిలోన శంకరా. ౫౮

చం. స్థిరమతిభావనల్ సలిపి శీఘ్రమె మానస మాసనంబుగా
నరయ రచించి గొల్చుచు ముదశ్రులనర్ఘ్యము పాద్య మిచ్చిని
ర్భరముదముల్ నివేదన హారార్పణ మంచు నొసంగి భక్తిత
త్పరత మెలంగువారలదె భాగ్యవిశేష మటన్న శంకరా. ౫౪

చం. తనువనునొక్క టిచ్చి సతతంబు కుటుంబము నిర్వహించు లే
ఘన మనుబుద్ధి నిచ్చి భవకంధిని ముంచుచు తేలు మంచు నీ
యనుపమధీప్రగల్భవిధమంతయు నాపయి జూపితే యహా
వనజభవాస్త్రముల్ వదలవచ్చునె పిచ్చుకపైని శంకరా. ౫౫

చం. పరమకృపాతిరేకపరిపాలితనీరజజాండజాల దు
స్తరనిగమాంతవాక్యచయసన్నుతసద్గుణశీల దీనపా
మరసురకల్పభూరుహసమాంచితనిత్యదమాలవాల యీ
కరణిని జాలమేల నను గావ నుపేక్షయునేల శంకరా. ౫౬

చం. అమితదయాంతరంగ కుసుమాయుధగర్వవిభంగ శాంకరీ
కమలదళేక్షణాహృదయకంజలసన్మదభృంగ కుందస
త్సుమసమపాండురాగపరితుష్టవృషాధిపరాట్తురంగ ఓం
నమయని నీపదాబ్జముల నమ్మితి భక్తి జెలంగ శంకరా. ౫౭

ఉ. హైమవతీకళత్ర కలహాశనముఖ్యమునీంద్రమానసా
రామసుచైత్ర వేదనికరాద్భుతసంస్తవవాక్యపాత్ర స
ర్వామరవాగ్ఝరీనిరతవర్ణితభవ్యచరిత్ర కుందస
త్కోమలశుభ్రగాత్ర నిను గొల్చెద మాధవమిత్ర శంకరా. ౫౫

చం. నిరుపమభక్తచిత్తకమనీయసరోజవిహార పార్వతీ
సరసహృదంబుజాతవసుసంచయచోర రమాపతీపురం
దరవిధిముఖ్యచింతితసుధాసమభవ్యచరిత్రసార యీ
కరణిని చింతదీర నను గావవు నీకిది మేర శంకరా ౬౦

ఉ. రంగుల మీరుదక్షిణకరాంచితకంకణచిత్రచిత్రతా
భంగురవర్ణముల్ చదువ పాతకులైనను పీనులైననున్
మంగళముల్ ఘటింతు ననుమాటలు వింటినిజంబుగా జగ
న్మంగళదాతవౌట ననుమానములేద టజేయశంకరా. ౫౯

చం. పదములయుక్తిజేర్చి రసభావములన్ గురిపించి శ్లేషసం
పదలనమర్చి యంత్యనియమాదుల గూర్చియహాయనన్ రసా
స్పదమధుపద్యజాలముల బల్కినుతింపగ జాల మూఢుడన్
మదిముద మొందుమా సుతునిమాటలుగా వెయటంచు శంకరా. ౬౦

ఉ. సుందరమందిరంబులు వసూత్కరనిత్యపరంపరల్ సతీ
సుందరి బోలుచక్కని విశుద్ధచరిత్రకులాంగనల్ ముదం
బందగ పుత్రపౌత్రులు సుఖాన్వితులై యటులుంట నో జగ
న్మందిర నిన్నుగొల్చు ననమానమహత్త్వముగాదె శంకరా. ౬౧

చం. జలనిధివీచికాంబుకణజాలములం గణియింపనో జగత్
ఫలద భవన్మహామహిమ పల్కినుతింపగ జాల జన్మనిన్
గొలువరె నూలుపోగొకటి గూర్చియటుల్ ముద మొందు పెద్దలుం
బలికినవెల్ల మాధురిగ భావనసేయడె తండ్రి శంకరా. ౬౨

చం. ఎరుగనివాడ వెట్లు పరమేశ్వర నల్వదివత్సరంబులున్
బరులనుగొల్చి సంసరణబంధములన్ బడిమగ్గ జేసి తీ
సరణిని మోదమందితివె చాలు రుజాన్వితు జేసి తైన నిన్
మరతునె భక్తకల్పకమ మానక కొల్చెద నమ్మి శంకరా. ౬౩

చం. ఎరుగుదువీవు నన్ను రసహీన పదోక్తకవిత్వతత్త్వ శే
ఖరబిరుదాంకితుండ నని కాని మదీయసుపుణ్యమేమొ మ
ద్విరచితపద్యముల్ వినగ వేడ్కజనించె నహా విచిత్రమా
తర మెమహాద్భుతం బనుచు బల్కిన పుల్కలెసంగు శంకరా. ౬౪

చం. పలుగతు లుగ్గడించి తొలిపల్కులు నిన్నలఘోష నిచ్చలుఁ
నలువకు తమ్మికంటికి ననాద్యు డనం దగు వేల్పు దీనులఁ
ఖలులయినఁ భరించి తనకార్యమటంచు శుభంబుగొల్పు దా
చిలువలదాల్చు దైవమని చెప్పుచు సన్నుతి సల్పు శంకరా. ౨౧

చం. నిరుపమసత్కృపాబ్ధియని నీకుడిచేత ధరించినట్టి యా
బిరుదము నమ్మితిఁ గద యుపేక్షనుజూచి ననుఁ పరీక్ష లీ
సరణిని చేయ జూచితివిచాలు నిదేమన కోపమా జగ
ద్వరశుభదాయి నీకిటులు వాంఛయె జాలము సేయ శంకరా. ౨౨

చం. పటుతరయుక్తిసంకలితబంధముఖాదికవిత్వచిత్రవా
క్పటిమరచించు వీడనుచు భావస చేసి, నిరర్థకంబుగా
గుటకలు మ్రింగబోకు నిను గొల్వ దలంచియు పద్యసంచయం
బటునిటు నల్లితిన్ కరుణహారమె కాగ ధరింపు శంకరా. ౨౩

ఉ. ఫాలమునన్నరద్వయము బాగుగ మోడ్చి భవత్పదంబులఁ
వ్రాలి పలాహకాంచితరవార్భటులఁ మొఱవెట్టెదఁ కృపా
శాలి నగాత్మజాహృదయసారసభవ్యమదాళి పాపరు
గ్జాలవనౌఘకీలి నను గావగ నిన్ బ్రతిమాలి శంకరా. ౨౪

చం. పులియొడలట్లు శాలువ విభూతి యొడల్ దిగబూత భూషలా
చిలువలు బుస్సుమంచు నిక జెప్పగనేల శ్మశానవాటియే
నిలయము రుద్రుడంచు భయనీరధి పేరవియన్ని చూచి నే
వెలవెలబోను నీపదము వీడను జుమ్మిక రూఢి శంకరా. ౨౫

చం. గురుడ వజాదిసర్వసురకోటి కజాండసహస్రమండితో
దరుడవు దీనపామరవశాదిసమస్తజనౌఘసచ్ఛుభం
కరుడవు భక్తతాపసనికాయలసద్హృదయాంబుజాతభా
స్కరుడవటంచు నిన్ గొలిచి కాదె తరింతురు వారు శంకరా. ౨౬

చం. వరములొసంగవచ్చు బలవంతులదైత్యుల ద్రుంపవచ్చు ని
ర్భరఘనహార్దసంపదల పట్టగుపుత్రకళత్రమిత్రులన్
స్థిరజత గూర్పవచ్చు భయదాయకమంచు దలంపకుండ న
గ్గరళము ద్రావ రెవ్వరు జగంబులగాచుటకైన శంకరా. ౨౭

చం. శిరమున నభ్రవాహినికి శేశయువైరియు దేహకాంతియున్
కరముల భోగిసంతతులు కాయవిలిప్త విభూతియున్ భవ
ద్వరతురగంబుసత్యగుణవర్ణత జాటుచు నుండ కొందరీ
శ్వరుడు తమోగుణుండనుచు వర్ణనసేతు రదేల శంకరా. ౨౮

ఉ. శీతమయూఖునిన్ బరమశీతజలాంచిత నభ్రగాపగన్
బ్రీతి శిరంబునం దునిచి, పేదల దీనుల బ్రోతు వంచు నీ
శీతలహృత్కృపాఝరి యశేషజగంబుల దీనకల్పవి
ఖ్యాతి వహింప నుగ్రుడని కంపమునొందెద రేల శంకరా. ౨౯

చం. నిరుపమసత్కృపారసఘనీపరితర్పితదేవబృంద వి
స్ఫురమురుదేహకాంతిపరిపోషితకుంద నగాధిపాత్మజా
కరయుగలిప్తచందనముఖాదిసుగంధ నిజోదరస్ఫురత్
సరసిజజాండకంద నుతి సల్పెద నీదయ నంద శంకరా. ౩౦

ఉ. అనుపమవైభవాస్పద మహాద్భుతభవ్యకటాక్ష పాపకృత్
దనుజసమూహసంతతవిదారణదక్ష సమస్తలోకపా
వనకరుణాతిదీక్ష నతవర్గనిరంతరపక్ష దీనుడన్
ఘనకృప గావుమా యికనుగాదిటు సేయ నుపేక్ష శంకరా. ౩౧

ఉ. కలహవినోదమౌని దివిగానము జేయుట విందు నిచ్చుటన్
గాలి దినగొల్వకున్న మదిగూర్చినభక్తి జలాభిషేకముల్
సలిపినసల్పకుండినను సంతతమున్ గనిదీనులన్ ముదం
బలర ననుగ్రహించెదు దయామతివై వెయటంచు శంకరా. ౩౨

చం. అతులితభక్తిచామరకరాంచితయైశ్రమతీర వీచుటో
చతురతమీర దేహమున చల్లనిగంధముబూయుటో జగ
ద్గతవిషవహ్ని ద్రావుమనెగౌరియునీదుమహత్త్వమున్ జగ
ద్ధితముమనంబునం దలచియేకద యేమనవచ్చు శంకరా. ౪౩

చం. దినముయుగంబుగాగ నిటుతీర్చురుజన్ గృశియింప జూడ నీ
మనసెటులోర్చెనీకథయుమాసతికిన్ మొరపెట్ట కోపమా
తనయునితప్పులెన్నుదురెతండ్రులులోకమునందు వేయిటన్
ఘనకృప జూచిప్రోవగదె కారుణికోత్తమ శర్వ శంకరా. ౪౪

ఉ. ఫాలతలాక్ష నీవలుగ పద్మభవాండములెంత గోపికా
లోలునికృష్ణుబాణునని లో జయ మందగజేసి తండ్రు నీ
లీలలెపద్మజోగ్రికమలేశులు భేదములేదటంచున
బ్బాలునిగొప్పచేసితని భావనజేసినుతింతు శంకరా. ౪౫

చం. తిలకముదిద్దబోవ శిఖిదీప్తుల నుగ్రలలాటనేత్రమున్
చిలువలుబుస్సుమంచు నునుజేతుల గంధముబూయబూనినన్
తలసిగదీర్చబోవగ క్రుధామతిగంగ సపత్నిసేవలన్
సలుపుటయెట్లుశంకరి యసాధ్యపుసందియమయ్యె [illegible]

చం. మనవి పరాత్పరా నిఖిలమంగళ మాయమ తో[illegible]
ఘనభవకంధినీదుమని కాదెవిధించితి మట్టులీదలే[illegible]
కనుగద చేయుదోషముల గాఢకృపన్ క్షమియిం[illegible]
మనపసిబిడ్డదీనుడు సుమాయనవింటివిగాదె శం[illegible] ౪[illegible]

ఉ. అంచితదైవభక్తివిరతాత్ముడగాగ విరించిచేతవ్రా
యించియునజ్ఞుచేసి యిపుడీశ్వర నన్గరుణింపు మన్న[illegible]
సంచితమంచు చల్లగను సాకులుచెప్పెద వేమిటమనీ
మంచి యపారమం చలయుమాసతి చెప్పగవింటె శంకరా. ౪[illegible]

ఉ. నందనుఁడజ్ఞుఁడై పసితనంబున జేసినపుణ్యపాపముల్
పొందుట తల్లిదండ్రులని పూర్వమె వింటి పురాణగాథ లా
చందమెఱింగియే యటులజన్మము నీపసిబిడ్డనంచు నా
నందముతోడ నిర్భయుఁడ నైతిని తండ్రివిగాన శంకరా. ౭౯

చం. పరగ ననల్పదాహమున బ్రాణముపోయెడివేళ గంజియో
సరసజలంబొ చిక్కినను చాలునటంచును మొఱ్ఱపెట్టగా
త్వరపడబోకు మిచ్చెదసుధారసపానక మెల్లి యన్నటుల్
కరుణనుజూచి సత్వరత గావ నుపేక్ష వహింతె శంకరా. ౮౦

చం. కరికరమొప్పు తుందిలవికారత నున్నవినాయకుండు భవ
ద్వరసుతుఁడన్న భీతిహరివారిజగర్భులు నాదిపూజ్యుగా
నిరతముగొల్తురంచు విని నీమురిపెంపునుతుండ నంటి నా
నెరసులు తప్పులున్న గననేరరజాదులు భీతి శంకరా. ౮౧

చం. పెనిచి చిత్తవింతముల్ నిరుపేదయుగాక మహాధనాఢ్యుఁడై
మునుగకయుండ చాలు ననమోయని మ్రొక్కెదచిన్నకోర్కెయు
య్యనఘ [illegible] యెన్నఁడు నీదెస నిర్భయుండనై
మనుమని [illegible] మన్ననచేయుము ప్రీతి శంకరా. ౮౨

ఉ. పొందుభవన్మహామహిమ వేదముచే నుతులొందు యోగిరా
ట్బృంద [illegible] లయుక్తి [illegible] లవిందు శాంకరీ
[illegible] నెల్లదీర్పగా
[illegible] నెప్పునను మన్ననగావుముముందు శంకరా ౮౩

చం. [illegible] నేమిర పోవుమన్నను
[illegible] చాటున దాగితి గెంటజూతువా
[illegible] వాదు శరణాగతరక్షకుడన్న మాటయే
పొసగదు చూడుసర్వజనపూజ్యత నీకొదవంగ శంకరా. ౮౪

చం. విసుగగుగాక నీకునను వెఱ్ఱియటంచు నిరాకరించి నా
దెసవిముఖుండవౌచు గడుదీక్షతజూపి భవాబ్ధియందు నిన్
విసరెదనంచు భీతిలగ వేబెదరింతువుగాక నీకృపా
రసఘనదృష్టిజూతువు పరాత్పర నిశ్చయమట్లు శంకరా. ౯౫

చం. తెలియక చెప్పితేల యతిదీర్ఘసమాసములేవి మాధురుల్
గులుకగ చిత్రవాక్యరసగుంభనలేవి హరుండుమెచ్చ డీ
పలుకులటంచు మిత్రులన బల్కితి బిడ్డడు తప్పుమాటలన్
బలికిన తండ్రిహాయి యనిభావన సేయఁడెయంచు శంకరా. ౯౬

చం. కరమనురక్తినవ్వుచు నగాత్మజ మేలము లాడుచుండి క
ప్పురపువిడెంబు లీయ పరిపూర్ణముదంబున ప్రొద్దుపుచ్చునిన్
సరసవిహీనపద్యముల సందడిజేతునె యీశతంబు ము
త్కరసుమదామమంచు దగ కంఠమునం ధరియింపు శంకరా. ౯౭

చం. చిరచిరలాడబోకు నిను జేరి భజించినవారికిన్ శుభో
త్కర మరుదయ్యె నన్ననదిగౌరవమెట్లు సహించుటెట్లు పా
పరతుడ వందునా పతితపావను డన్ బిరుదంబులేదె నన్
మరచితివా నిజంబ యవమానమునీకగుజుమ్ము శంకరా. ౯౮

ఉ. చందనచర్చమైన ఘనసారసుగంధపుహారమైన సత్
కుందనవారవిందసుమకోరకరంజితదామమైన నీ
మందునిపద్యజాలమె చుమా మదిమోదముజెంది యోజగ
న్మందిర చేకొనంగదె యుమాధవ యర్పణచేతు శంకరా. ౯౯

ఉ. మెచ్చకపూనవంచు పరమేశ్వరు డౌటయెరింగియే భవత్
సచ్చరితంబుపద్యముల జాడ నుతించుచు పూలదండగా
నిచ్చితి గైకొనందగు నహీనకృపన్ మది మోదమందుమా
పిచ్చుకగుంటమీద గడుప్రేమసురాపగయట్లు శంకరా. ౧౦౦

చం. అలతిగజూతువేమొ కమలాక్షుకళంధరబుట్టి సర్వభూ
వలయభరంబుదీర్చఖలవర్గముద్రుంచియు కోటిలింగసం
స్థలనినునిల్పినట్టిగుణధాముడు మిత్రుడురామచంద్రు డా
యలఘునిపేరివాడను దయామతిజూతువుగాక శంకరా. ౧౦౧

చం. పదములజేరినన్ శరణుబల్కినదీనుడు వీనిగావ నా
విధియని తోచదో మిగుల వేడ్కజనించెనె ఖట్వవాసనం
పదల నొసంగి బాధలకు బాల్పడ జేయుచు జూడ శర్వపర్
సదయు డటన్న యాబిరుదు సత్యముగాదె వచింపు శంకరా. ౧౦౨

చం. మనసు దయాబ్ధి నిక్క మనుమానము సుంతయు లేదు హేంసపుర్
గనుగొన దోచె బావహరి గావ నుపేక్షనుజూచెతొల్లియో
మనియొకొయంచు లోననను మానముచే నిటుజాగు సేయగా
జనునె దయాబ్ధివంచు హరి సంతసమందును గాదె శంకరా. ౧౦౩

చం. సారతపఃప్రభావబుషిసంతతికిన్ నెలవైన గౌతమీ
వారివసిష్ఠపశ్చిమపువాహినిగా బ్రవహించు కోటిపస్
జేరువ సావరం బనగ జెన్నగుతొల్లిటికాపురంబు క
స్తూరి యనంగ వంశ మనుచున్ దెలుపన్వినలేదె శంకరా. ౧౦౪

ఉ. పూలసరంబునల్లితి నపూర్వమనోహరమంచు బ్రీతితో
దాలుపగోరి పాలునుసుధారసపూర మటంచు నివ్వ నన్
మేలము లాడబోకు పరమేశ్వరిపల్కులు వింటివా సుధా
జాలము బిడ్డపల్కులన చాలరుచించునటంచు శంకరా. ౧౦౫

ఉ. మంజులధీప్రభన్ గురుసమానుడు భీష్ముడు దేశపాండ్యనా
రంజిలుపేర్లవత్స వయరాజజగత్పతి గౌరవించుమృ
త్యుంజయమంత్రి ధర్మనిరతుం డతడా ప్రపితామహుండు హృ
త్కంజనివాసివైయతనిగాథ లెరుంగుదు గాదె శంకరా. ౧౦౬

చం. నిరతతపఃప్రభావనిధి నీతివిధిజ్ఞుడునీకు పార్వతీ
శ్వర కడుభక్తుడైనశివశంకరమంత్రి పితామహుండు త
ద్వరసుతుడైనరాజనకు ధర్మసతీమణి నర్సమాంబకే
నరయగ రామచంద్రు డనునాత్మజుడన్ విశదంబె శంకరా. ౧౦౭

ఉ. శీతమయూఖజూటగుణశేఖరులై కడుభక్తిమీర ము
త్తాతయు తాతతండ్రియు మదగ్రజుడున్ భవదీయ నామపు
ఖ్యాతివహించి నీదయనుగాంచిరి భేదము లేదు రామవి
ఖ్యాతియనన్ మహోముద మె కాన ననున్ గరుణింపు శంకరా. ౧౦౮